# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 365 పేజీలు - 6 ఆదివారం 24 నవంబర్ 2024


## ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

**- సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 23 :** బేగంపేట్ నవంబర్ 23: ఆశ వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్) అన్నారు. ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ శనివారం ఆశ వర్కర్లకు మారేడ్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో అనేక హామీలను ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక ఏడాది కావస్తున్నా హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆశ వర్కర్లకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లకు ఉమాదేవి, విజయలక్ష్మి, శశికళ, మానస, మమత, తదితరులు పాల్గొన్నారు.


## మహాయుతి కూటమి చరిత్రాత్మక విజయం..

**తొలి అక్షరం/ఢిల్లీ, నవంబర్ 23 :**మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలో మహాయుతి కూటమి విజయంపై మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.మహారాష్ట్రలో అభివృద్ధి, సుపరిపాలనలు గెలిచాయని.. ప్రజల అభివృద్ధి, అభ్యున్నతి కోసం మహాయుక్తి కూటమి ప్రభుత్వం ఇదే విధంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.మరోవైపు.. జార?ండ్‌లో అధికారం దక్కించుకున్న ఇండియా కూటమికి ప్రధాని అభినందనలు చెప్పారు. బీజేపీ గెలుపు కోసం క్షేత్రస్థాయిలో పనిచేసిన ప్రతీ ఒక్క కార్యకర్తను చూసి గర్వపడుతున్నట్లు నరేంద్ర మోదీ వెల్లడించారు.



## ఇది ప్రజల విజయం : ప్రియాంక గాంధీ

**తొలి అక్షరం/వయనాడ్,నవంబర్ 23 :**కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ వయనాడ్‌లో భారీ విజయం సాధించారు. తన అభ్యర్థిపై ఏకంగా 4.04 లక్షలకుపైగా ఓట్ల మెజార్టీతో గెలిచారు. వయనాడ్ నుంచి మొదటిసారిగా పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసిన ప్రియాంక గాంధీ ఇలా భారీ మెజార్టీతో గెలవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు.ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ తన గెలుపుపై ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రజలు తనపై చూపించిన విశ్వాసంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయాన్ని ప్రజల విజయంగా అభివర్ణించారు. పార్లమెంటులో మీ తరఫున తన గళాన్ని విప్పుతానని పేర్కొన్నారు. తన ప్రచారం కోసం పనిచేసిన యూడీఎఫ్‌లోని సహచరులు, కేరళలోని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తల్లి సోనియా గాంధీ, భర్త రాబర్ట్ వద్రా ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేనిదంటూ కొనియాడారు.



## ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులు

- మహారాష్ట్రలో రేవంత్ పప్పులు ఉడకలేదు
- ఎక్స్‌లో పోస్ట్ చేసిన కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 23 :** దేశ భవిష్యత్‌కు ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులనే విషయం మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఫలితాలతో తేలిపోయిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. బలమైన ప్రతిపక్షంగా కూడా నిలవలేని కాంగ్రెస్ దేశంలో ప్రాంతీయ పార్టీలను నాశనం చేస్తోందని ఆక్షేపించారు. ఈ మేరకు భారాస సోషల్ మీడియాలో పోస్ట్

వివరాలు 2లో

## వయనాడ్‌లో భారీ విజయం సాధించిన ప్రియాంక

- తొలిసారి లోక్‌సభలో అడుగుపెడుతున్న చెల్లి
- అన్న రాహుల్ మెజార్టీని దాటేసి రికార్డ్ మెజార్టీ
- రికార్డె మెజార్టీపై సిఎం రేవంత్ హర్షం



**తొలి అక్షరం/వయనాడ్,నవంబర్ 23:** కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ తొలి అడుగులోనే విజయఢంకా మోగించారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో భారీ విజయాన్ని దక్కించుకున్నారు. ఈ స్థానంలో తన సమీప అభ్యర్థిపై 3.94లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీంతో అన్నా చెల్లెళ్లిద్దరూ లోక్‌సభ సభ్యులయ్యారు. తల్లి సోనియా ఇప్పటికే రాజ్యసభలో ఉన్నారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64లక్షల ఓట్ల మెజార్టీని ప్రియాంక దాటేశారు. వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3 లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. సీపీఐ

వివరాలు 2లో



## మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను తిప్పికొట్టారు

**తెలంగాణలోనూ వ్యతిరేకత వస్తోంది: బండి**

**తొలి అక్షరం/కరీంనగర్,నవంబర్ 23 :** తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల విసుగు చెందారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోందన్నారు. మహారాష్ట్రలో ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ కూటమిని నమ్మలేదన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల

వివరాలు 2లో

## హైదరాబాద్ తాగునీటి అవసరాలపై దృష్టి

- కార్యాచరణ రూపొందించాలని ఆదేశం
- అధికారులతో సమీక్షించిన సిఎం రేవంత్



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 23 :** హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీ ల గోదావరి జలాల తరలింపు పైన ముఖ్యమంత్రి సమీక్షించారు.. తన నివాసంలో జలమండలి, ఇరిగేషన్ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నుంచి నీటి తరలింపు పైన సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఏ ప్రాజెక్టు నుంచి నీటి తరలింపునకు ఎంత వ్యయం అవుతుంది,

వివరాలు 2లో

## రూ.18.27కోట్ల దీపావళి బోనస్

- సింగరేణి రిటైర్డ్ కార్మికులకు దీపావళి బోనస్
- ఈ నెల 27న ఖాతాల్లో జమ
- సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 23 :** సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సంబంధించిన దీపావళి బోనస్ రూ.18.27కోట్లు ఈ నెల 27న ఖాతాల్లో జమ చేస్తామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడించారు. 2023-24 ఆర్థిక సంవత్సరం, ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 24 మధ్య పని చేసి రిటైర్డ్ అయిన కార్మికులకు సంబంధించి పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీమ్ (దీపావళి బోనస్) సొమ్మును విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 27న ఆయా కార్మికుల ఖాతాల్లో దీపావళి బోనస్ జమవుతుందని సీఎండీ ఒక ప్రకటనలో వెల్లడించారు. దాదాపు 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.93,750 చొప్పున మొత్తంగా రూ.18.27కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27న రిటైర్డ్ కార్మికుల ఖాతాల్లో జమ చేసేందుకు

వివరాలు 2లో

## మోడీ నాయకత్వానికి అండగా మహారాష్ట్ర

- ఎన్నికల ఫలితాలపై కిషన్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 23:** ఏ ఎన్నిక జరిగినా బీజేపీదే విజయమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మోదీ నాయకత్వానికి అండగా నిలిచినందుకు మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మహావికాస్ అఘాడీ కూటమి విద్వేషాలు ప్రచారం చేశారని విమర్శించారు. ఎంవీఏ కూటమిని ప్రజలు నమ్మలేదన్నారు కిషన్ రెడ్డి. మహారాష్ట్ర ప్రజలు వారసత్వం చూడలేదన్నారు మహారాష్ట్రలో ఎన్డీయే కూటమికి ఓట్లు, సీట్లు భారీగా పెరిగాయన్నారు కిషన్ రెడ్డి. శరద్ పవార్ శకం ముగిసిందన్నారు. కాంగ్రెస్ కులం,మతం పేరుతో ప్రచారం చేసిందని.. మహారాష్ట్ర, జార్కండ్ లో కలిపి కాంగ్రెస్ కు 30 సీట్లు కూడా రాలేదని ఎద్దేవా చేశారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతోందన్నారు. మహారాష్ట్రలో సీఎం ఈవీఎం కుట్ర అంటూ కాంగ్రెస్ కూటమి నేతలు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు కిషన్ రెడ్డి. సంజయ్ రౌత్ వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. ఓడి పోయినప్పుడు ఈవీ ఎంలపై ఆరోపణలు చేయడం కాంగ్రెస్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. కర్ణాటక, జార్ఖండ్, తెలంగాణలో గెలిచినప్పుడు ఈవీఎంలపై ఎందుకు మాట్లాడలేదని కిషన్ రెడ్డి ప్రశ్నించారు

## అదానీకి యూఎస్ సెక్యూరిటీ ఎక్స్ఛేంజ్ కమిషన్ సమన్లు

**- లంచం ఆరోపణలపై వైఖరిని స్పష్టంచేయాలని కోరిన కమిషన్**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్ 23 :** అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు గౌతమ్ అదానీతో పాటు ఆయన మేనల్లుడు సాగర్‌కు యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ సమన్లు జారీ చేసింది. సోలార్ ఎనర్జీ కాంట్రాక్టులను పొందేందుకు 265 మిలియన్ డాలర్ల (రూ.2,200 కోట్లు) లంచం ఇచ్చారన్న ఆరోపణలపై తమ వైఖరిని స్పష్టం చేయాలని కమిషన్ కోరింది. అహ్మదాబాద్‌లోని అదానీ శాంతివన్ ఫామ్ నివాసానికి, అలాగే

వివరాలు 2లో

## వయనాడ్‌లో భారీ విజయం సాధించిన ప్రియాంక

(మొదటి పేజీ తరువాయి)

నాయకురాలు అన్నీ రాజాపై 3.64 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాయ్‌బరేలీలోనూ విజయం సాధించడంతో ఆ తర్వాత ఈ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్య మైంది. అనంతరం ప్రియాంక రంగంలోకి దిగారు. ఝార్ఖండ్ తొలి విడత ఎన్నికలతో పాటుగా నవంబర్ 13న ఈ స్థానంలో పోలింగ్ జరిగింది. వయనాడ్ ఉప ఎన్నికల్లో యూడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రియాంక గాంధీ రికార్డు మెజారిటీతో ప్రభంజనం సృష్టించారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీ పేరిట నమోదైన మెజారిటీ రికార్డును ప్రియాంక బద్ధలు కొట్టారు. శనివారం మధ్యాహ్నం వయనాడ్‌లో ప్రియాంక గాంధీ మెజారిటీ 3 లక్షల 77 వేల 517 ఓట్లు దాటింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీకి వయనాడ్‌లో 3,64,422 ఓట్ల మెజారిటీ దక్కింది. ఈ రికార్డును బద్ధలు కొట్టి అన్న మెజారిటీ రికార్డును తిరగరాసిన చెల్లిగా ప్రియాంక గాంధీ నిలిచింది. అన్ని రౌండ్ల కౌంటింగ్ పూర్తయ్యే సమయానికి వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి 4 లక్షల మెజారిటీ దక్కొచ్చనే అంచనాలున్నాయి. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీకి ప్రజలు రికార్డు స్థాయిలో విజయాన్ని అందిస్తారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈమేరకు శనివారం రేవంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. వయనాడ్ ప్రజలు ఆమెకు రికార్డు స్థాయి విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఘన విజయంతో తొలిసారిగా ప్రియాంక గాంధీ పార్లమెంటులో అడుగుపెట్టబోతున్నారని హర్షాన్ని వ్యక్తం చేశారు.

## ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులు

(మొదటి పేజీ తరువాయి)

చేసింది.'కాంగ్రెస్ చేతగానీ, అసమర్థత కారణంగానే భాజపా మనుగడ కొనసాగుతోంది. ప్రాంతీయ పార్టీల కృషిని విస్మరిస్తూ జాతీయ పార్టీలైన కాంగ్రెస్, భాజపాలు సిగ్గు లేకుండా విమర్శలు చేస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం ఘోర ఓటమి నుంచి కాంగ్రెస్‌ను కాపాడలేకపోయింది. ఆయన అసత్య ప్రచారాన్ని మరాఠా ప్రజలు నమ్మలేదు. ఇకనైనా తెలంగాణలో గెలిపించిన ప్రజల కోసం, వాళ్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చటం కోసం రేవంత్ పనిచేయాలి. ఏడాది క్రితం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపై దృష్టి పెట్టాలి. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలనే కుట్రలో కాంగ్రెస్ ఎక్కువ కాదు.. భాజపా తక్కువ కాదు'అని కేటీఆర్ పేర్కొన్నారు.

## మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను తిప్పికొట్టారు

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో కరీంనగల్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ కూటమి ముక్కలు కావడం ఖాయమన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మొదలుకాబోతున్నాయని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ ఎమ్మెల్యేలే కూలుస్తారని స్పష్టం చేశారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా మహారాష్ట్రలో పట్టిన గతే పడుతుంది. ఎందుకంటే ఒక్క హామీలను అమలు చేయలేదు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

## హైదరాబాద్ తాగునీటి అవసరాలపై దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

నీటి లభ్యత పైన పూర్తి అధ్యయనం చేయాలని సూచన..చేశారు. వచ్చే నెల 1వ తేదీ వరకు టెండర్లకు వెళ్లేలా కార్యచరణ రూపొందించాలన్న సీఎం అందుకు తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. సమీక్షలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఇరిగేషన్ శాఖసెక్రటరీప్రశాంత్‌జె.పాటిల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రూ.18.27కోట్ల దీపావళి బోనస్

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆర్థిక, సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

## అదానీకి యూఎస్ సెక్యూరిటీ ఎక్ఛేంజ్ కమిషన్ సమన్లు

(మొదటి పేజీ తరువాయి)

మేనల్లుడు సాగర్ బోడక్‌దేవ్ నివాసానికి సమన్లు పంపింది. ఈ నెల 21న న్యూయార్క్ ఈస్టర్న్ కోర్టు నుంచి నోటీసులు పంపింది. సమన్లు అందుకున్న 21 రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని చెప్పింది. అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు, చైర్మన్ గౌతమ్ అదానీ అమెరికన్ ఇన్వెస్టర్లను మోసం చేశారని, ప్రభుత్వ అధికారులకు లంచం ఇచ్చినట్లు యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ ఆరోపించిన విషయం తెలిసిందే. సోలార్ ప్రాజెక్టు కాంట్రాక్టులు పొందేందుకు భారతీయ అధికారులకు 250 మిలియన్ డాలర్లు లంచం ఇచ్చినట్లు అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ అమెరికాలో క్రిమినల్ అభియోగాలను ఎదుర్కొంటున్నారు. గౌతమ్ అదానీపై విదేశీ లంచం, సెక్యూరిటీల మోసం, వైర్‌ఫ్రాడ్ కుట్ర, సంబంధిత అభియోగాలు నమోదైన విషయం తెలిసిందే. రెండు దశాబ్దాల్లో రెండు బిలియన్ డాలర్ల విలువైన సోలార్ కాంట్రాక్టులు దక్కించుకునేందుకు అదానీ 250 మిలియన్ డాలర్లకుపైగా లంచం ఇచ్చినట్లు ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అయితే, అదానీ గ్రూప్ ఆరోపణలను ఖండించింది.

# రైతులకు అవగాహన కల్పించే సదస్సు

- ఈనెల 30న మహబూబ్ నగర్ లో రైతు సదస్సు ఏర్పాటు
- అధునాతన సాగు పద్ధతులపై అవగాహన
- సదస్సులో కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల ఆవిష్కరణలు
- వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 23 :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈనెల 30న మహబూబ్ నగర్ లో రైతు సదస్సును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు అంతా పాల్గొనేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఒక సభలా కాకుండా రైతులకు అవగాహన కల్పించే సదస్సులా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సదస్సులో వ్యవసాయంలో వచ్చిన అధునాతన సాగు పద్ధతులకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ యూనివర్సిటీ అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల కొత్త ఆవిష్కరణలను రైతుల ముందు ఉంచాలని చెప్పారు. ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, ముందులు కొట్టేందుకు డ్రోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సైతం ప్రదర్శించాలని అన్నారు. 30న జరిగే ఈ సభకు అప్పటికప్పుడు వెళ్లి వచ్చేలా కాకుండా మూడు రోజుల పాటూ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 28వ తేదీ నుండి స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ జరిగిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఆధార్ నంబర్ తప్పుగా ఉండటం, బ్యాంక్ ఖాతాల్లో పేర్లు తప్పుగా ఉండటం లాంటి కారణాల వల్ల కొంతమందికి మాత్రం మాఫీ జరగలేదని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ మంత్రి తుమ్మల, అధికారులు పాల్గొన్నారు. మరోవైపు ఈరోజునే ఇరిగేషన్ అధికారులతోనూ సీఎం సమావేశం అయ్యారు. జంట నగరాల తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి నీటిని తరలింపు అంశంపై జూబ్లిహిల్స్ లోని తన నివాసంలో రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ, జలమండలి అధికారులతో చర్చించారు. తెలంగాణ కోర్ అర్బన్ రీజన్ హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి నీటిన తరలించడానికి సంబంధించి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

## కర్నటకలో కాంగ్రెస్ జోష్

- మూడు ఉప ఎన్నికల్లో ఘన విజయం
- ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన సిఎం సిద్దరామయ్య

**తొలి అక్షరం/బెంగళూరు,నవంబర్ 23 :** కర్ణాటకలో మూడు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించింది. శిగ్గావ్, సండూరు, చెన్నపట్నలలో ఆ పార్టీ అభ్యర్థుల విజయంపై సీఎం సిద్ధరామయ్య హర్షం వ్యక్తం చేశారు. మూడు స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థుల్ని గెలిపించిన ప్రజలకు 'ఎక్స్' వేదికగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విపక్షాలు నిరంతరం దూషణలు, తప్పుడు ఆరోపణలకు ఎదురొడ్డి సాధించిన ఈ విజయం ఓ అద్భుతంలా కనబడుతోందన్నారు. ఈ సమయంలో ఈ విజయానికి కృషిచేసిన కార్యకర్తలు, నేతలను అభినందించారు. ఈ గెలుపుతో ప్రభుత్వంపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ ఫలితాలు ప్రజల కోసం పనిచేయాలనే తమ సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయన్నారు. కర్ణాటకలోని చెన్నపట్నలో జేడీఎస్ అభ్యర్థి, మాజీ సీఎం కుమారస్వామి తనయుడు నిఖిల్ కుమారస్వామిపై.. శిగ్గావ్, సండూరు స్థానాల్లో భాజపా అభ్యర్థులపై కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. 2023లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మూడు స్థానాలను మూడు ప్రధాన పార్టీలు గెలుచుకున్నవే. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో శిగ్గావ్‌లో భాజపా అభ్యర్థి బసవరాజ బొమ్మై, చెన్నపట్నలో జేడీఎస్ అభ్యర్థి కుమారస్వామి, సండూరులో కాంగ్రెస్ అభ్యర్థి తుకారాం అప్పట్లో గెలిచారు. ఈ ముగ్గురూ 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచి తమ శాసనసభ సభ్యత్వాలకు రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు



అనివార్య మయ్యాయి. అయితే, తాజాగా నిర్వహించిన ఉప ఎన్నికల్లో గతంలో గెలిచిన స్థానాన్ని నిలబెట్టుకోవడంతో పాటు మరో రెండు స్థానాలను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది.

## రైతుల పక్షాన పోరాటానికి జైలు

- పట్నం మహేందర్ రెడ్డికి కెటిఆర్ పరామర్శ
- రేవంత్ తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారని వ్యాఖ్య

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 23 :**బలహీనవర్గాల రైతుల తరఫున పోరాటం చేసిన పాపానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి జైల్లో గడపాల్సి వస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. చర్లపల్లి జైలులో ఉన్న నరేందర్‌రెడ్డితో ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. '30 మంది అమాయక రైతులను జైల్లో పెట్టారు.. వాళ్ల కోసం పోరాటం చేయండి. ఫార్మా విలేజ్‌ను ప్రజలపై రుద్దుతున్నారని.. అక్కడి పేదల పక్షాన పోరాడాలని ములాఖత్



సందర్భంగా పట్నం నరేందర్‌రెడ్డి చెప్పారు. భూములు ఇవ్వం అన్నందుకు.. కాంగ్రెస్ కార్యకర్తలు ఇష్టం వచ్చినట్టు అరాచకాలు చేస్తున్నారు. కొడంగల్‌లో సర్పంచ్‌గా పనిచేసిన వ్యక్తి.. కాంగ్రెస్ పాలనలో అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన ఇంటికి అడ్డంగా గోడ కట్టి దారి లేకుండా చేస్తే అవమానం భరించలేక క్షోభతో బలవన్మరణానికి పాల్పడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి చక్రవర్తి, నియంత కాదు. సొంత నియోజకవర్గమైతే అదేమైనా మీ సామ్రాజ్యమా ?నాడు శిశుపాలుని పాపాలు లెక్క పెట్టినట్టు.. నేడు రేవంత్ పాపాలను ప్రజలు లెక్క పెడుతున్నారు. భూ కుంభకోణాలు, ఫార్మా విలేజ్ పేరిట దౌర్జన్యాలు చేస్తున్నారు. తమ భూములను ప్రభుత్వం దౌర్జన్యంగా గుంజుకుంటే ఇవ్వబోమన్న ఒకే ఒక్క మాటకి.. 30 మందికి పైగా రైతులు జైళ్లలో మగ్గుతున్నారు. వారి కుటుంబాలకు మేం ఒక్కటే చెబుతున్నాం.. మీరు భయపడాల్సిన అవసరం లేదు.. మీ వెనక కేసీఆర్ ఉన్నారు. తప్పకుండా న్యాయం, ధర్మం గెలుస్తుంది. రేవంత్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు లేకుండా గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## 29 రాష్ట్రాల్లో బెస్ట్ సీఎం రేవంత్ రెడ్డి

- రేవంత్ రెడ్డిది మిడిల్ క్లాస్ మెంటాలిటీ
- టాలీవుడ్ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ ప్రశంసలు



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 23 :** ఇండియాలోని 29 రాష్ట్రాల్లో బెస్ట్ సీఎం రేవంత్ రెడ్డి అంటూ టాలీవుడ్ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ ప్రశంసలు కురింపించారు. ఓ టీవీ ఇంటర్వ్యూలో బండ్ల మాట్లాడుతూ%ౌ% ఆయనది ఈరోజుకు కూడా మిడిల్ క్లాస్ మెంటాలిటీ అని చెప్పారు. ముఖ్యమంత్రిని అనే అహంభావం అస్సలు లేదని అన్నారు. ఇదివరకు ఉన్న సీఎంను కలవాలంటే ఎంత కష్టం ఉండేదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. పదేళ్లపాటూ మంత్రులనే కలవలేదని చెప్పారు. రేవంత్ రెడ్డికి ఉన్న బ్యూటీ వాళ్ల కుటుంబమే అని కొనియాడారు. ఎవరని అయినా రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకుని పేరు పెట్టి పిలుస్తారని చెప్పారు. ఇదిలా ఉంటే బండ్ల గణేష్ నిర్మాతగా, నటుడుగా ఎంతో పేరు సంపాదించుకున్నారు. మొదట కమిడియన్ గా కెరీర్ ప్రారంభించినప్పటికీ ఆ తరవాత నిర్మాతగా ఎంట్రీ ఇచ్చారు. తీన్ మార్ సినిమాకు నిర్మాతగా చేయగా ఆ సినిమా నష్టాలను తెచ్చిపెట్టింది. అయినప్పటికీ వెనకడుగు వేయకుండా పవన్ కల్యాణ్ తో గబ్బర్ సింగ్ సినిమాను నిర్మించారు. ఈ సినిమాతోనే బండ్లకు నిర్మాతగా గుర్తింపు వచ్చింది. ఆ తరవాత చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అయినప్పటికీ సినిమాలను నిర్మిస్తున్నారు. కేవలం సినిమాలే కాకుండా బండ్ల రాజకీయాల్లోకి సైతం ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ నుండి ఆయన ఎమ్మెల్యే టికెట్ కూడా ఆశించారని అప్పట్లో వార్తలు వచ్చాయి. కానీ టికెట్ దక్కకపోయినా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ పార్టీకి సేవలందిస్తున్నారు. ఇక గతంలో చాలా సార్లు తనకు రేవంత్ రెడ్డి అంటే అభిమానం అని చెప్పగా మరోసారి ఇంటర్వ్యూలో రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపించారు.

## తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

- మరో 26 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 23 :** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా.. మరో 26 నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరు చేసింది. ప్రిన్సిపల్ సెక్రెటరీ బీ.వెంకటేశం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. బోధన్, పెద్దపల్లి, డోర్నకల్, సత్తుపల్లి, వైరా, కోదాడ, కొత్తగూడెం, నకిరేకల్, నాగార్జున సాగర్, తాండూరు, మక్తల్, రామగుండం, నారాయణ్ పేట, జుక్కల్, చొప్పదండి, కల్వకుర్తి, నిజామాబాద్ రూరల్, వనపర్తి, చేవేళ్ల, జగిత్యాల, వికారాబాద్, గద్వాల, ధర్మపురి, మెదక్, మేడ్చల్, ఆర్మూరు నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు అయ్యాయి. అక్టోబర్ 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌కు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అదే రోజు మొదటి విడతలో మంజూరైన 28 ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు శంకుస్థాపన చేశారు. ఇప్పటికే వీటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5వేల కోట్లు కేటాయించగా.. ఒక్కో స్కూల్ నిర్మాణానికి రూ.26 కోట్లు ఖర్చు చేయనున్నారు.తెలంగాణ ప్రభుత్వం నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేడెట్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో.. ఒక్కో దాంట్లో 2,560 మంది విద్యార్థులు 4వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ (12వ తరగతి) వరకు చదువుకోనున్నారు. వీటిల్లో వేర్వేరు బ్లాక్‌లు ఉంటాయి. ప్రతి స్కూల్లో 30 మంది చొప్పున 120 మంది టీచర్లు పనిచేస్తారు. లైబ్రరీలో 5 వేల పుస్తకాలు, కంప్యూటర్ సెంటర్‌లో 60 కంప్యూటర్లు ఉంటాయి. అన్ని తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు ఉంటాయి. ఈ ఇంటిగ్రేటెడ్ గురుకుల భవనాలు నిర్మించే ప్రాంతాల్లో 25 ఏళ్ల కిందటి నుంచి అక్కడి ఉష్ణోగ్రతలు, వర్షపాతం, చలి, వేడిగాలుల తీవ్రత తదితర వాతావరణ అంశాల్ని ఆర్కిటెక్ సంస్థ పరిగణనలోకి తీసుకుంది. వాతావరణ అనుకూల భవనాలను డిజైన్ చేసింది. ప్రతి డార్మిటరీ గదిలో 10 బెడ్‌లు, రెండు బాత్‌రూములు ఉండేలా ప్రణాళిక రూపొందించారు.ప్రతి క్యాంపస్‌లో తరగతి గదులు, ల్యాబొరేటరీలు కాకుండా.. కంప్యూటర్ సెంటర్, లైబ్రరీ, ఆడిటోరియం, ఇండోర్ స్పోర్ట్స్, క్రికెట్, ఫుట్‌బాల్ మైదానాలు, బాస్కెట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్ కోర్టులు, ఔట్‌డోర్ జిమ్, థియేటర్, ల్యాండ్‌స్కేప్ కోర్టులు వంటి అధునాతన సౌకర్యాలు ఉండనున్నాయి. మొదటి విడతలో కొడంగల్, హుస్నాబాద్, హుజూర్‌నగర్, ములుగు, ఖమ్మం, కొల్లాపూర్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, అచ్చంపేట, తిరుమలగిరి, మధిర, నల్గొండ, మంథని, పాలేరు, వరంగల్, అందోలు, భూపాలపల్లి, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఈ స్కూల్స్ నిర్మించనున్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసినా పాలకుర్తి శాసన సభ్యులు యశస్విని రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్23:** బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని వారి క్యాంపు కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసినా పాలకుర్తి శాసన సభ్యులు మామిడాల యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం లోని పాలకుర్తి మండలం మరియు తొర్రూర్ బస్టాండ్ అభివృద్ధికి నిధుల మంజూరు చెయ్యాలని కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్

## ధర్మరావుపేటలో యోగ సెంటర్ ప్రారంభం



**తొలి అక్షరం/గణపురం:** మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో యోగ సెంటర్ ను ఆయుర్వేదిక్ మెడికల్ ఆపిసర్ డాక్టర్ సదానందం శనివారం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకున్న ఆయుస్మాన్ భరత్ లో భాగంగా ఈ జిల్లలో మెదటి విడతలో 8 యోగ సెంటర్ రాగ అందులో ధర్మారావుపేట సెంటర్ ఒకటి ఈ సెంటర్లో పురుషుల విభాగానికి పూజరి విజయభాస్కర్ మహిళా విభాగానికి వసంత యోగ మాస్టర్ లుగా ప్రభుత్వం రిక్రూమెంట్ చేసి ఈ గ్రామానికి పంపడం పట్ల గ్రామ ప్రజలు హార్షం వ్యక్తం చేశారు. అనేక శారీరక మానసిక రుగ్మాతలతో ఇబ్బందులు పడుతున్న ఇప్పుడున్న సమాజంలో ప్రతి మనిషికి యోగ ధ్యానం ఆట పాట తప్పనిసరి వాటి ద్వారా మానసిక ఉల్లాసం తో పాటు ఆరోగ్యన్ని పెంపోదించుకోవచ్చు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల సుభాష్, వాల నర్సింగ రావు, ఆకుల రవీందర్, పోతుల విజేందర్, ఆకుల సదానందం, దామోదర్ జలపారపు సాయిలు దూలం శంకర్, గండు శ్రీధర్, శ్రీనివాస్, బెనికి రాజు, పాలకుర్తి సుభాష్, గంపల వేణు, గందె ప్రకాష్, పూజరి బాబు, కటకం స్వామి, సింగం రాజ, బొల్లం రాజమౌళి పాల్గొన్నారు.

## సైనికుని తండ్రికి అంతిమ కన్నీటి వీడ్కోలు




**తొలి అక్షరం/దంతాలపల్లి నవంబర్ 23:** దంతాలపల్లి మండలంలోని ఒక మారుమూల గ్రామంలో రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబంలో జన్మించి, ఎన్నో కష్టాలకు ఎదురుండి తనకున్న ఐదుగురి సంతానంలో అందరు ప్రయోజకులవ్వాలని అనుకున్నాడు. చదువులు చదివించి సంపాదనే ధ్యేయం అని కాకుండా ఈ రోజుల్లో ఆ తండ్రి మాత్రం తన కుమారుడిని తను పుట్టిన గడ్డకు సేవ చేయాలని,దేశసేవే లక్ష్యంగా దేశ సేవకు భారత సైనిక పోలీస్ సైన్యంలో చేర్పించి,భారతదేశానికి సేవ చేసే వీరున్ని కన్న తండ్రి మారుమూల గొల్లగూడెంలో చెమటోడ్చి కష్టించి పని చేసి తన కుమారులను ప్రయోజకులను చేసిన తండ్రి జటంగి బిక్షం మండల కేంద్రంలో శుక్రవారం మరణించాడు. వీరి అంతిమ వీడ్కోలు ను కుటుంబ సభ్యులు, బంధువులు, ఆత్మీయుల మధ్య సాగింది.జై జవాన్ జై కిసాన్ అన్నట్టుగా, జవాన్ తండ్రి మృతి చెందడంతో కడసారి చూసేందుకు ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కన్నీటి సంద్రం నడుమ ఆయనకు వీడ్కోలు పలికారు. భారత సైన్యంలో చేరి విధులు నిర్వహిస్తున్న భారత సైనికుడు జటంగి సౌనయ్య తండ్రి మృతి చెందడంతో తీవ్ర దిగ్భ్రాంతికి లోనైనా తన మిత్రులు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు అధ్యక్షులు చిల్లా నిరంజన్,ప్రధాన కార్యదర్శి ఊడుగుల ఐలేష్ యాదవ్, ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న,కొండ వెంకన్న, తన కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు.

## మహారాష్ట్ర లో ఎన్డీయే అఖండ విజయంపై సంబురాలు

● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 23:** మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ, ఎన్డీయే అఖండ విజయం సాధించిన సందర్భంగా శనివారం తొర్రూర్ పట్టణంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద బీజేపీ తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రజలు బీజేపీ, ఎన్డీయే కూటమి కి పెద్ద ఎత్తున మద్దతు పలికి మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు కు అవకాశం కల్పించి ఆశీర్వదించారని వారి నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ము చేయకుండా మహాయుతి కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ, రాహుల్ ఉచిత హామీలను,దొంగ గ్యారెంటీ లను, కుట్రలను కుతంత్రాలను మహారాష్ట్ర ప్రజలు తిరస్కరించి కర్రు కాల్చి వాత పెట్టారు అని తెలిపారు.రెండు రాష్ట్రాల్లో కలిపి కనీసం యాభై సీట్లు కూడా కాంగ్రెస్ పార్టీ గెలవలేదంటే కాంగ్రెస్ పై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థం చేసుకోవచ్చు అని తెలిపారు.ఉప ఎన్నికల్లో కూడా బీజేపీ ఘన విజయం సాధించడం అభినందనీయం అని తెలిపారు.భారత దేశ ఆర్థిక రాజధానిగా ప్రఖ్యాతి గాంచిన ముంబై గడ్డ పై కాషాయ జెండా ఎగురవేయడం శుభపరిణామం అని, ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలన పట్ల ప్రజల్లో రోజురోజుకు విశ్వాసం పెరుగుతున్నదని తెలిపారు.రాబోయే రోజుల్లో తెలంగాణ లో కూడా కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల, నాయకులు సౌద రమేష్,రచ్చ కుమార్, ,గట్టు రాంబాబు,పైండ్ల రాజేష్,గడల శేఖర్, నవీన్ రెడ్డి,రాజ కుమార్,గట్ల భరత్,గుండా సురేష్,ఛలపతి రాజ్, జలగం రవి,నూకల నవీన్, శీలం శ్రీనాథ్,కుమ్మరికుంట్ల శివ, రవితేజ, నిమ్మల సంపత్, నరసింహ చారి, తిరుపతి, కడెం యాకయ్య, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## డయాబెటిక్ వ్యాధి అనగా షుగర్ వ్యాధి: అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్




**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 23:** డయాబెటిక్ వ్యాధి అనగా షుగర్ వ్యాధి అని అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్ అన్నారు. తొర్రూర్ పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వారు అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ రోడ్డు లో గల విశ్రాంతిభవనం దగ్గర డయాబెటిక్ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా లయన్ నవీన్ కుమార్ మాట్లాడుతూ..డయాబెటిక్ వ్యాధి ఇది వంశపారంపర్యంగా నైనా, లేదా మన ఆహారపు అలవాట్లలో తేడా వలనైనా, మనిషి ఒత్తిడికి గురైనప్పుడు కూడా ఈ వ్యాధి సంభవించవచ్చునని, దీనిని నెగ్లెక్ట్ చేయకూడదని దీనికి గల నివారణ ఉపాయాలను వివరించారు. షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నవారిని ప్రత్యేక మైన వైద్యులను కలవాల్సిందిగా సూచించారు. ఈసామాజిక సేవ చేస్తున్నందుకు ప్రజలు లయన్స్ క్లబ్ తొర్రూర్ వారిని అభినందించారు. ప్రధాన కార్యదర్శి లయన్ రమేష్, కోశాధికారి లయన్ శంకర్, లయన్ రవీందర్ రెడ్డి,లయన్ నగేష్, లయన్ రమేష్ కుమార్, లయన్ నరేష్ రెడ్డి, జలీల్ మొదలగు వారు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ శేఖర్ కుటుంబానికి అండగా ఉంటాం

● ఆపదలో ఉన్న జర్నలిస్ట్‌లకు ఆసరా అవుతాం ● టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 23:** ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన తొర్రూర్ కు చెందిన జర్నలిస్ట్ శేఖర్ కుటుంబానికి టియుడబ్ల్యూజే(ఐజేయు) అండగా ఉంటుందని, జిల్లాలో ఏ.. జర్నలిస్ట్ కు అవసరం వచ్చినా, ఆపద వచ్చిన శక్తిమేరకు ఆసరా అవుతామని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అన్నారు.తొర్రూర్ కు చెందిన జర్నలిస్ట్ శేఖర్ కుటుంబానికి ప్రభుత్వపరంగా అందవలసిన సహాయం కోసం దరఖాస్తులను మహబూబాబాద్ డిపిఆర్వో రాజేంద్రప్రసాద్ కు అందజేసారు. డిపిఆర్వో పరిశీలన అనంతరం ఇచ్చిన నివేదికను తాము స్వయంగా హైదరాబాద్ వెళ్ళి ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కి అందజేస్తామని, శేఖర్ కుటుంబానికి అండగా నిలవాలని, అన్ని ప్రయోజనాలు త్వరగా అందేలా చూడాలని కోరుతామని జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జిల్లా కోశాధికారి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలికంగా "విధుల నిష్క్రమణ" విరమించిన న్యాయవాదులు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 23:** గత కొన్ని రోజులుగా విధులకు దూరంగా ఉన్న తొర్రూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు తొర్రూర్ కోర్టు పరిధిలో గల .కక్షిదారుల ఇబ్బందుల దృష్ట్యా విధులకు హాజరు కానున్నారు.నిన్న హైకోర్టులో జరిగిన సమావేశంలో కొంత కాలంగా కోర్టులో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామనే బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణా చైర్మన్ నర్సింహా రెడ్డి, పోర్ట్ ఫోలియో జడ్జి, తదితర న్యాయాధికారులలి హామీ మేరకు, ఈరోజు బార్ అసోసియేషన్ హాల్ లో జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించి, సభ్యుల అభిప్రాయం మేరకు తాత్కాలికంగా విధుల పునఃహజరుకు అంఘీకరించారు.బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబ ర్ విష్ణువర్ధన్ రెడ్డి, తొర్రూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కలువకొలను ప్రవీణ్ రాజు, జనరల్ సెక్రటరీ ఆర్కే ఘనపురంలి సీనియర్ న్యాయవాదులు బండపల్లి వెంకన్న, పొడకంటి యాకాంబరం, ముకుందరావు, వల్లపు మధుసూధన్,మహేష్, వెంకటరత్నం, రఘురామ్ రెడ్డి, అశోక్, సైదులు, వెంకటేశ్వర్లు, విజయ, కృపావతి,నగెష్,గంపల ప్రవీణ్,శ్రీధర్,గౌస్,అనిల్,యాకేందర్ క్లర్కులు పాల్గొన్నారు.



## కార్తీక మాసంలో అన్నదానం ఎంతో విశిష్టమైనది

● వ్యాపార వేత్త రిపోర్టర్ ఇమ్మ డి రాంబాబు, గీతా రాణి దంపతులు స్వామి వారికి పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ ● ఈ నెల 15 నుండి స్వాములకు అన్నదాన కార్యక్రమం ప్రారంభం





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 23:**తొర్రూర్ పట్టణ కేంద్రంలోని మహబూబాద్ వెళ్లే మార్గం కేవిబి నగర్ లో గల హరిహరక్షేత్రం శ్రీ అయ్యప్ప స్వామి దేవాల యంలో ఆలయ నిర్వాహకులు దారం ప్రసాద్ ఆధ్వర్యంలో,ఈ నెల 15నుండి స్వాములకు అన్నదాన కార్యక్రమం ప్రారంభం అయింది. శనివారం ఆలయ ట్రస్ట్ సభ్యులు, వ్యాపార వేత్త, ఆంధ్రప్రభ రిపోర్టర్ ఇమ్మ డి రాంబాబు, గీతా రాణి దంపతులు స్వామి వారికి పూజలు నిర్వహించి అయ్య ప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అయ్యప్ప మాలదరించడం జన్మజన్మల పుణ్యమని ఏకాగ్రత మానసిక ప్రశాంతత దైవచింతన పెంచుతుందని చెప్పారు. నిర్వాహకులు మాట్లాడుతూ.. దారం ప్రసాద్, బిజ్జాల వెంకటరమణ, వల్లపు మధు లు.మాట్లాడుతూ.. కార్తీక మాసంలో అన్నదానం ఎంతో విశిష్టమైనదని,కీ. శే ఇమ్మడి శ్రీనివాస్ జన్మదినం 24 న పురస్కరించుకొని,రాంబాబు దంపతులు శనివారం మాల ధరించిన సుమారు 600 మంది అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ పంపిణీ చేయడం,సహకిరించినందుకు వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని స్వామి వారిని కోరుకుంటున్నామని చెప్పారు. భక్తులు ఎవరైనా అన్నదానం కార్యక్రమంకు సహకారం అందించవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ తాంత్రి పూజారులు రంజిత్ పొట్టి నంబూద్రి,రేగురి శ్రీనివాస్, నిమ్మల శేఖర్, బట్టి కమల్, వీరన్న వేమిశెట్టి రాము నాల్లం శ్రీనివాస్ చింత రజిని, బిజ్జాల వాసు, బిజ్జాల సుధీర్, రాధిక లతో పాటు సీనియర్ స్వాములు, కన్ని గంట కత్తి గధ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అల్పాహార ప్రసాద వితరణ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 23:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని కంటాయపాలెం రోడ్డులో గల స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వికాస తరంగిణి తొర్రూర్ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహించే శాశ్వత శనివార కైంకర్య సేవలో భాగంగా ఈ శనివారం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపకులు, లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వ్యవస్థాపకులు ఆధ్యాత్మిక సామాజిక సేవలు, వైద్యో నారాయణ హరి వైద్య వృత్తి పరంగా బీద బడుగు బలహీన వర్గాలకు చేయూతనిస్తూఎన్నో ధార్మిక కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్ కుందూర్ గీతా రాజేందర్ రెడ్డి దంపతులు శ్రీనివాసమూర్తికి ఇష్టమైన పవిత్ర కార్తీక మాసం సందర్భంగా భక్తులకు అల్పాహారం ప్రసాద వితరణ చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఆరుట్ల శ్రీకాంతా చార్యులు వీరి గోత్రనామాలచే అర్చన చేసి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్తీక మాస శని వార అల్పాహార ప్రసాద వితరణ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, భూక్యా ప్రియాంక, ప్రసూన ఉపేందర్, నాళ్ళ కృష్ణమూర్తి,చోడవరపు రాము, నాళ్ళ శ్రీనివాస్, నూనె స్వరూప మోహనరావు, దారా శివప్రసాద్, తమ్మి ఉపేందర్ రావు,ముది రెడ్డి, రమణా రెడ్డి, చలువాది ఉపేందర్, వెంశెట్టి జగదీష్, భాస్కర్ రాజు,ఎన్ఎన్ రెడ్డి, వేద వెంకటేశ్వర్లు, ఆర్సి చంద్ర మొగిలి, భక్తులు వికాస తరంగిణి సభ్యులు ఆలయాకమిటి సభ్యులు పాల్గొన్నారు.

## చలి కాలం తీసుకోవాలిసిన జాగ్రతలు: డిఎంఎచ్ఓ డాక్టర్ గుండాల మురళీధర్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి పి. సైదులు),నవంబర్23:** చలితీవ్రత క్రమంగా పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. రాత్రి వేళ పొగ మంచుతో కూడిన గాలులు వీస్తున్నాయి రానున్న రోజుల్లో చలితీవ్రత మరింత పెరిగే అవకాశం ఉండడంతో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ జి మురళీధర్ నేడు ఒక ప్రకటన లో తెలిపారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరం, శ్వాస సంబంధిత సమస్యలు ఏర్పడే ప్రమాదముందని, ఈ నేపథ్యంలో ముఖ్యంగా వృద్ధులు, చిన్నారుల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఎందుకంటే వారిలో రోగ నిరోదక శక్తి తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.**చలికాలంలో వచ్చే వ్యాధులు...** చలి కారణంగా జ్వరం వంటిపై దద్దుర్లు రావచ్చు. దగ్గు, ముక్కు కారడం, శ్వాస సంబంధిత సమస్యలు, గొంతు నొప్పి, తుమ్ములు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి లక్షణాలు ఉన్న చిన్నారుల ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ ఏర్పడి నిమోనియా బారిన పడే అవకాశం ఉందని, గాలిద్వారా సూక్ష్మ జీవులు శరీరంలో ప్రవేశించి తెల్ల రక్తకణాలను నిర్వీర్యం చేయడంతో రోగ నిరోధక శక్తి తగ్గుతుందని కాబట్టి ప్రజలు క్రింద తెలిపిన జాగ్రతలు పాటించాలని తెలిపారు.చిన్న పిల్లలు వెచ్చగా ఉండటానికి స్వెటర్లు వేసి చెవులకు వెచ్చదనం కోసం టోపి పెట్టాలి. వీలైతే కాళ్లకు చేతులకు సాక్సులు, గ్లౌస్ లు వేయాలని నెలల వయసు గల చిన్నారులను తల్లి పొత్తిళ్లలో పడుకోబెట్టాలని, ఉదయం పూట ఎండలో ఉంచాలని, చిన్నారులతో ఉదయం ప్రయాణాలు చేయొద్దని, పిల్లలకు అవసరమైన అన్ని టీకాలు ఇప్పించాలని, రాత్రి వేళల్లో చల్లగాలి రాకుండా ఇంట్లో కిటికిలు తలుపులు మూసి వేసి వెచ్చదనం కోసం వేడి నిచ్చే హైవోల్టేజీ బల్బులను వేయాలని, ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు వాడకూడదని కాచి చల్లార్చిన నీటిని తాగించాలని. వేడి వేడి ఆహార పదార్థాలను తినిపించాలని, కూల్డ్రింక్స్, ఇతర తినుబండారాలకు దూరంగా ఉంచాలని ఆయన తెలిపారు.

# ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**● సామాన్యులకు దక్కని ఊరట ● సామాన్యులకు గుదిబండగా మారిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానం**

**తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 23:** నరసింహులపేట మండల కేంద్రంలో రాష్ట్రవ్యాప్తంగా కార్మిక కర్షక జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపులో భాగంగా నర్సింహులపేట కార్మిక కర్షక జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ నాగరాజు వినతిపత్రం అందజేసి అనంతరం వారు మాట్లాడుతూ సిఐటియు జిల్లా నాయకులు గునిగంటి మోహన్ మాట్లాడుతూ అటు దేశంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానంలో అవలంబిస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక రైతు ప్రజావ్యతిరేక బడ్జెట్ను సవరించాలన్నారు నాలుగు లేబర్ కోడ్ బిల్లులను విద్యుత్ సవరణ 2022 బిల్లును రద్దు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు గుణిగంటి మోహన రైతు సంఘం మండల అధ్యక్షుడు సోమిరెడ్డి రైతు సంఘం మండల కార్యదర్శి బానోతు సర్వన్వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మందుల యాకూబ్ బండ పెల్లివెంకటేశ్వర్లు పల్లెల పాపారావుతదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం

**● సంబరాలు జరిపిన నెక్కొండ మండల అధ్యక్షుడు నాయిని అశోక్**



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 23:** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో మండల అధ్యక్షులు నాయిని అశోక్ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన శుభ సందర్భంగా నెక్కొండ మండలంలోని అంబేద్కర్ సెంటర్లో బాణసంచా పేల్చుతూ మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.అలాగే ఈ కార్యక్రమంలో ఇంత విజయవంతం చేసిన భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు అలాగే స్వీట్లు పంచుతూ విజయోత్సవ ర్యాలీ కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి తెలంగాణ లక్ష్మయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు సురేష్, నెక్కొండ మండల సభ్యత్వ నమోదు ప్రముఖు దామరచర్ల రామారావు,రాంపల్లి రాజగోపాల్, గడ్డల సతీష్, కాసాని వీరస్వామి,భారతీయ జనతా పార్టీ అభిమానులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.


# రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

**● మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలలో (బిజెపి)మరోసారి అధికారం**

**● మోదీ దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి..**

**● ప్రపంచ అతిపెద్ద పార్టీగా (భాజపా)ను విస్తరింపజేశారు**

**● డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**తొలిఅక్షరం/నర్సంపేట నవంబర్ 23:** నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు చౌరస్తాలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ మరోసారి గెలిచి అధికారంలోకి రావడంతో టపాసులు పేలిచి,స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్న బీజేపీ శ్రేణులు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..మోదీ దేశాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రదేశాలకు దీటుగా మన భారతదేశంలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలియజేశారు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని,అలాగే ప్రపంచంలోనే గొప్ప నాయకుడు భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ అని తెలియచేశారు.మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ గెలుపు మోడీ చేస్తున్న అభివృద్ధికి నిదర్శనమని తెలియజేశారు. అలాగే ఉత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలో అలాగే నర్సంపేట నియోజకవర్గంలో కూడా జరగబోయే అన్ని ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ప్రజలు ఓటు వేసి భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకువస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజక వర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం ఆంజనేయులు,ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు బాణోత్ వీరన్న,జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, నర్సంపేట మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి,దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్,చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, ఖానాపురం మండల ప్రధాన కార్యదర్శులు జల్లి మధు మరియు పాపయ్య, నూతనకంటి శ్రీనివాస్, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు సూత్రపు సరిత, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, మాజీ వార్డ్ మెంబర్ పొదిళ్ల రామచందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, ఖానాపురం మండల నాయకులు రాదారపు అశోక్, జిల్లా యువ మోర్చా నాయకులు ఎర్ర రాజు, పల్లంకొండ శ్రీను, అన్వేష్, మల్యాల సాంబమూర్తి, శివాంజన్ సింగ్,యువ మోర్చా నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంగాడి మోహన్ రెడ్డికి నివాళులు (బీఎస్పీ)పార్టీ నేత బుర్రి సాగర్



**తొలిఅక్షరం/నర్సంపేట, నవంబర్23:** నర్సంపేట నియోజకవర్గం నాగులపల్లి గ్రామం చెందిన గంగాడి మోహన్ రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్య రీత్యా మరణించడం జరిగింది గంగాడి మోహన్ రెడ్డి గతంలో గ్రామానికి ఎంతో సేవ చేశారు పాఠశాలలు నిర్మించే విషయంలో ఆయన వంతు కృషి చేశారు గ్రామ ప్రజలు ఎప్పటికీ ఆయన లేని లోటు తీర్చలేనిది ఆయన కుటుంబానికి తీరని లోటు ఎవరు తీర్చలేని బాధ అధర్య పడకుండా ధైర్యంగా ఉండాలని ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పార్థివ దేహం నీకి దండ వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తనుగుల శ్రీకాంత్, తనుగుల రామచంద్రు,బిఎస్పి మండల అధ్యక్షుడు.గొర్రె రాములు రాధా రపు యాదయ్య పెసరి మొగిలి గొర్రె యాకయ్య.తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

**● 12000 జీవనభృతి నెలకు ఇవ్వాలి ● తాసిల్దార్ వినతి పత్రం అందజేత**



**తొలి అక్షరం/నరసింహులపేట నవంబర్ 23:** అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం"ఏఐకేఎంఎస్.రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా శనివారం నరసింహుల పేట మండల కేంద్రంలో తాసిల్దార్ నాగరాజు మెమోరాండం ఇవ్వటం జరిగింది ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ 45 కోట్ల బడ్జెట్లో గాని రాష్ట్ర ప్రభుత్వ మూడు లక్షల కోట్ల బడ్జెట్లో గాని వ్యవసాయ కూలీలకు ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు జరపలేదు. వ్యవసాయ ఉత్పత్తిలో కూలీల శ్రమ మూలమైంది. నేడున్న ధరల ప్రకారం ఒక కుటుంబం జీవించాలంటే కనీసంగా నెలకు 26000 కావాలి. 60 లక్షల మంది వ్యవసాయ కూలీలు రాష్ట్రంలో ఉన్నారు ఈ ఆదాయం సమకూర్చే శక్తి మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నప్పటికీ సంపన్న వర్గాల పై ప్రేమతో వీరికి ఏమీ చేయటం లేదు. రేవంత్ రెడ్డి వ్యవసాయ కార్మికులకు 12000 జీవనభృతి ఇస్తానన్న హామీని ఇంతవరకు అమలు చేయలేదు. ఆరు గ్యారెంటీ ల అమలు అస్తవ్యస్తంగా, అరకొరగానే ఉన్నది. దేశవ్యాప్తంగా 14 కోట్ల వ్యవసాయ కూలీలకు కేంద్ర బిజెపి గవర్నమెంట్ చేసింది ఏమీ లేదు. పైగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు చమత్కారాలతో విమర్శలు చేసుకుంటూ కూలీలను మోసం చేస్తున్నారు. మూడు ఎకరాలలోపు భూమి ఉన్న చిన్న రైతులు కూడా కూలిపైన ఆధారపడుతున్నారు. అని అన్నారు ఇతర కార్మికులకు ఇస్తున్నట్టుగా నెలకు 2000 పెన్షన్ సంవత్సరానికి 24,000 అవుతున్నాయి. వ్యవసాయ కూలీలకు కనీసం గా జీవన భృతి నెలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని మా సంఘం డిమాండ్ చేస్తున్నాది. కావున తక్షణమే దేశంలో 60 శాతం మంది గా ఉన్న వ్యవసాయ కూలీలకు తక్షణమే జీవన భృతిస్తూ, ఇతర పేదలకు పెన్షన్ కూడా 4000 ఇవ్వాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నదిఅన్నారు. వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ పల్లెల పాపారావు, వెంకటయ్య పాల్గొన్నారు.

# టియుఎఫ్ పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 23:**తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు 27-28 తేదీలలో కరీంనగర్ నుండి వేములవాడ పాదయాత్ర పోస్టర్ ను నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్, ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు ల ర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రజనీకాంత్ మాట్లాడుతూ 27,28 వ తేదీల్లో జరిగే పాదయాత్రకు తెలంగాణ మలిదశ ఉద్యమకా రులందరూ తప్పక హాజరు కావాలని కోరారు. మండల అధ్యక్షుడు కొత్త సంపత్ రెడ్డి, మాట్లాడుతూ జార్కండ్ తరహాలో ఉద్యమకారులకు 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలాన్ని ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రతి ఒక్క ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. కార్యక్ర మంలో ఉద్యమకారు లు కవులు కళాకారుల రాష్ట్ర కొకన్వీనర్ శ్రీనివాస్, జిల్లా మీడియా అధికార ప్రతినిధి నర్మెట యాదగిరి, జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి,జిల్లా కార్యదర్శి కత్తుల సదానందం, జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు శాడా సరితా రెడ్డి , నర్సంపేట డివిజన్ అధికార ప్రతినిధి బొడ్డుపల్లి అజయ్ కుమార్ ,నెక్కొండ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి , మండల అధ్యక్షురాలు శాడా అనిత రెడ్డి , ఉపాధ్య క్షురాలు అల్లి ఉమాదేవి, రమ్యసుధ,శోభ,విజయ, ఉపాధ్యక్షులు యకయ్య , మెండ నర్సయ్య, కోరుకొండ యకయ్య ,కోమల్ రెడ్డి, నర్సింహ,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో జిల్లా వ్యవసాయ అధికారి క్షేత్ర సందర్శన



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 23:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని వివిధ గ్రామాల పంట పొలాల క్షేత్ర పర్యటన ప్రస్తుత వాతారణ పరిస్థితులలో మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు మరియు కలుపు నివారణ లో రైతులు **తీసుకోవాల్సిన జాగ్రత్తలు:** నెక్కొండ మండలంలోని నెక్కొండ, ముదిగొండ, సీతారాం పురం, దీక్షకుంట గ్రామాలలో పంటలని సందర్శించడం జరిగింది. ఈ సందర్శనకు కె, అనురాధ , జిల్లా వ్యవసాయ అధికారి,వరంగల్, పి. సారంగం, కన్సల్ టెంట్, జాతీయ ఆహార భద్రత మిషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా, నాగరాజు, మండల వ్యవసాయ అధికారి నెక్కొండ , వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు మొక్కజొన్న పంటలో ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.**మొక్కజొన్న :**మొక్కజొన్నలో కత్తెర పురుగుయాజమాన్యం :మొక్కజొన్న పంటలో అక్కడక్కడ కత్తెర పురుగు గమనించడమైనది.మొక్కజొన్న చేను చుట్టూ 2నుండి 3 వరుసలు నేపియర్ గడ్డి వేసుకోవాలి. **విత్తన శుద్ధి :**మొక్కజొన్న లో విత్తన శుద్ధి కొరకు ఫర్టెంజా డ్యూ ం సెంట్రనీ పోప్రోలు ం తమ్మితో ఎగ్జామ్ 5-6 మీ. లీ. కిలో విత్తనం చొప్పున కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి. ప్రారంభ దశలో వేపనూనె ఎకరాకు ఒక లీటర్ చొప్పున తరువాత దశలో ఇమా మెక్టిన్ బెంజోయేట్ 80 గ్రాములు ఎకరాకు చొప్పున పిచికారీ చేసుకోవాలి.ఉదృత దశలో దీని నివారణకు 0.4 మి. లీ. క్లోరంట్రానీలిప్రోల్ లేదా0.5 మి. లీ. స్పైనటోరం మందును లీటరు నీటి కలిపి ఆకుల సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం మరియు 9 కిలోల ఇసుకను కలిపి చూడల లో వేసి కత్తెర పురుగును నివారించుకోవాలి.బాగా లావుగా ఉన్న లార్వాల నివారణకు విషపు ఎరను తయారు చేసుకొని సుడిలో వేసుకోవాలి. అంటే ఎకరానికి 10 కిలోల తౌడు, 2 కిలోల బెల్లం తీసుకొని, బెల్లమును 2-3 లీటర్ల నీటిలో కరిగించి, తరువాత తౌడులో కలిపి మిశ్రమాన్ని 24 గంటలు పులియనిచ్చి వేసే అరగంట ముందు ఈ మిశ్రమానికి 100 గ్రాముల థయోడికార్బ్ (లార్విన్) కలిపి మొక్క సుడిలో వేస్తే సమర్థవంతముగా కత్తెర పురుగును అరికట్టవచ్చు.. కత్తెర పురుగు అదుపు కోసం లింగాకర్షక బుట్టలను 8-10 చొప్పున ఎకరాకు వాడాలి.**కలుపు నివారణ :** విత్తిన 48 గంటల లోపు పదనులో అట్రాజిన్ 800-1000 గ్రాములు చొప్పున ఎకరాకు వాడాలి.విత్తిన 20-25 రోజులకు 2- 4 ఆకుల దశలలో పోస్ట్ ఎమెర్జెన్స్ గా మొక్కజొన్న లో కలుపు నివారణకు టేంబోట్రియోన్ ద్రావకం ( లాడిస్ ) 115 మీ.లి. ం అట్రజిన్ 400 గ్రా.లు లేదా హాలో సల్ఫ్యూ రాన్ ( సెంప్రా) 36 గ్రా. ం అట్రజిన్ 400 గ్రా.లు లేదా టోప్రమిజోన్ ( టింజర్) 36 మి.లి. ంఅట్రజిన్ 400 గ్రా.లు లేదా మీసో ట్రయోన్ (కలారీస్ ఎక్స్ ట్రా) 1400 మి.లి.+atrazine 400 grams ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాలి.రైతులందరూ పైన తెలిపిన సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడి పొందగలరని కోరనైనది.

# ఫ్రోబెల్ హైస్కూల్లో ఘనంగా ఫ్యాన్సీ డే ఉత్సవాలు



**తొలి అక్షరం/ గణపురం:** మండల కేంద్రంలోని ఫ్రొబెల్ మోడల్ హైస్కూల్లో శనివారం ప్రీ కేజీ స్టూడెంట్స్ ఫ్యాన్సీ డ్రెస్ లో పాఠశాల ఆవరణలో ప్రత్యేక ఆకర్షణగా నిర్వహించారు. నర్సరీ ఎల్కేజీ యూకేజీ పిల్లలు ఉత్సాహంగా ఫ్యాన్సీ డ్రెస్సులు ధరించి ఆటలు పాటలు, డ్యాన్సులతో కనువిందు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ సార్ మాట్లాడు తూ... పిల్లలు ఫ్యాన్సీ డ్రెస్ వేసుకోవడం వల్ల వాళ్లు పండుగ వాతావరణం లో విహరించినట్లు అనుభూతి పొందారు అలాగే పిల్లల్లో కొత్తదనం ఆనందం ఉట్టిపడ్డాయి పిల్లల ఆనందానికి అవధులు లేవని పేరెంట్స్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పాఠశాల కరెస్పాండెంట్, డైరెక్టర్లు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద ముప్పారంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీ ఓ, గణేష్



**తొలి అక్షరం/దంతాలపల్లి నవంబర్ 23:** మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలంలోని పెద్ద ముప్పారంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీ ఓ, గణేష్ అలాగే పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసి, వంట వండేవారు పరిశుభ్రంగా ఉంటూ తాజా కూరగాయలు మరియు మంచి బియ్యం వండి, పిల్లలకు వడ్డించే సమయములో శుభ్రంగా చేతులు కడుక్కొని విద్యార్థులకు మంచి ఆహారం అందించాలని తెలిపినారు. తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ రావు, డిప్యుటీ తహసీల్దార్ శ్రీలత, ఆర్ ఐ నాజిముద్దీన్, పాల్గొన్నారు.

# వన దుర్గ భవాని సన్నిధిలో ఘనంగా ఆకాశ దిపోత్సవం





**తొలి అక్షరం/పాపన్నపేట నవంబర్ 23:** ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం నందు శనివారం కార్తీక మాసం పురస్కరించుకొని ప్రదోషకాలం పూజ అనంతరం మరియు దీపారాధన మరియు ఆకాశ దీపోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పార్థవశర్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి: జిల్లా పౌరసంబంధాల అధికారి పి.రాజేంద్రప్రసాద్



**తొలి అక్షరం/ మహబూబాబాద్, నవంబర్ 23:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన లబ్దిదారులకు ప్రతి నెల రూ.3000/-ల చొప్పున పెన్షన్ను మీడియా అకాడమి ద్వారా అందించడం జరుగుతున్నది. జిల్లాలోని జర్నలిస్టుల కుటుంబాలు ఈ సంవత్సరం 2024-2025కు సంబంధించిన లైఫ్ సర్టిఫికేట్లను జిల్లా పౌరసంబంధాల కార్యాలయానికి తేది.26.11.2024 లోపు అందజేయవలసిందిగా జిల్లా పౌరసంబంధాల అధికారి, పి.రాజేంద్రప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బీసీ, ఎస్సీ.హాస్టల్ వార్డెన్లు అందుబాటులో లేకుంటే కఠిన చర్యలు తప్పవు

● మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలి: తాసిల్దార్ నాగరాజు





**తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 23:** ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు స్పెషల్ క్యాంప్ అండ్ సందర్భంగా ప్రతి పోలింగ్ కేంద్రాలు నిర్వహించడం జరిగింది అనంతరం మండల కేంద్రం లో బీసీ ఎస్సీహాస్టల్ బాయ్స్ హాస్టల్లో శనివారం స్థానిక తహసిల్దార్ నాగరాజు తనిఖీ చేయడం జరిగింది స్టడీ రూమ్స్, టాయిలెట్స్, తదితర పరిసరాలను పరిశీలించారు, విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని వార్డెన్ లకు ఆదేశించారు,విద్యార్థులతో కలిసి మాట్లాడుతూ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు, విద్య ఆహారం ఇతర సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. మండలంలోని వంతడుపుల పి పి సి కేంద్రాన్ని గ్రామాన్ని సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## రాష్ట్ర డీజీపీ చేతుల మిదిగా రివార్డ్స్ అందుకున్న జిల్లా పోలీస్ అధికారులు

● అత్యధిక కన్విక్షన్ రేట్ మహబూబాబాద్ జిల్లా

● గంజాయి కేసులో 11 కన్విక్షన్స్, 39 మందికి జైలు శిక్ష





**తొలి అక్షరం/మహబూబాబాద్ నవంబర్ 23:** తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన రివార్డ్ మేళాలో రాష్ట్రావ్యాప్తంగా గంజాయి కేసులలో ఎక్కువ కన్విక్షన్స్ మహబూబాబాద్ జిల్లా కు వచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ చేతులమిదిగా రివార్డ్స్ అందుకోవడం జరిగింది. అని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ.మహబూబాబాద్ జిల్లా లొ గంజాయి కేసులకు సంబంధించి ఎక్కువ కన్విక్షన్స్ రావడం అభినందనీయం అని అన్నారు.ఒక కేసులో దొషికి శిక్ష పడాలి అంటే కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ నుండి స్టేషన్ అధికారుల వరకు సాక్షులను ప్రవేశపెట్టడంలో, దర్యాప్తు చేయడంలో ఎంతో శ్రమపడాల్సి ఉంటుంది అన్నారు. గంజాయి కేసులలో కన్విక్షన్స్ రావడంలో ప్రతిభ కనపరిచిన సిబ్బంది అధికారులకు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సీఐ సరవయ్య, మరిపెడ ఎస్.ఐ సతీష్, బయ్యారం ఎస్.ఐ తిరుపతి తెలంగాణ రాష్ట్ర డీజీపీ చేతులమిదిగా రివార్డ్స్ అందుకున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వర్ధన్నపేట కేఆర్ నాగరాజు

**తొలి అక్షరం/హనుమకొండ , నవంబర్ 23 :** హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) 6 మంది లబ్ధిదారులకు సుమారు రూ.2 లక్షల 6 వేల రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన - సారయ్య డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, సీనియర్ నాయకులు అడుప మహేష్, మెట్టుగుట్ట దేవస్థానం చైర్మన్ పైడిపాల రఘు చందర్, కాజీపేట మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, యకంబ్ర చారి, సౌరం అభిలాష్ , గ్రామ శాఖ అధ్యక్షులు ముచ్చేర్ల స్టాలిన్, గొలుసుల సంతోష్, ఈర్ల రాజేందర్, నర్సింగోజు నరేందర్ చారి, లింగాస్వామి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





## నాలుగు లక్షల మెజారిటీతో ప్రియాంక గాంధీ విజయం

● కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్, మాజీ ఎంపీటీసీ అనురాధ హర్షం వ్యక్తం చేశారు



**తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 23:** కేరళ రాష్ట్రంలో ఎంపీ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ 4 లక్షల మెజార్టీ తో విజయం సాధించడం పట్ల కాంగ్రెస్.మండల అధ్యక్షులు రమేష్. మండల మాజీ ఎంపీటీసీ అనురాధ శనివారం హర్షం వ్యక్తం చేశారు. అనంతరం తొలి అక్షరంతో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం కోరుకుంటున్నారని వారు అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందాలంటే దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆమె అన్నారు. ప్రియాంక గాంధీ విజయం హర్షం వ్యక్తం చేశారు వరంగల్ మీటింగులో రేవంత్ రెడ్డి అన్న మాట గెలుపు ఖాయమని అన్నారు కావున ఈరోజు కాంగ్రెస్ పార్టీకి విజయం సాధించిందని అన్నారు డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అభివృద్ధి పనులు చేస్తున్నారని వారన్నారు త్వరలో డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు వస్తున్నాయని అన్నారు మండలంలోని వచ్చే ఎన్నికల గ్రామపంచాయతీలో అన్ని సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు కాంగ్రెస్ విజయవంతం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు అయినా వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ. రేఖ అనిల్ కాశ యాకయ్య తోపాటు తదితరులు ఉన్నారు

## ఈ-కామర్స్ వేర్ హౌస్‌లలో ఉద్యోగ అవకాశాలు

● జిల్లా ఉపాధి అధికారి టి రజిత



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్23:** మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో కే.ఎల్ టెక్నికల్ సర్వీసెస్, హైదరాబాదు వారి ద్వారా ఈ- కామర్స్ వేర్హౌసులలో( మేడ్చల్ దగ్గర ఈ కామర్స్ గిడ్డంగులు)లలో ప్యాకింగ్, నిల్వ చేయడము, లోడ్ చేయడము,అన్లోడ్ వంటి ఉద్యోగాలలో పనిచేయుటకు పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఇంగ్లీషు భాష పరిజ్ఞానం కలిగి స్త్రీ పురుష అర్హత కలిగిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలను అందించుటకుగాను ఈ నెల 26న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి రజిత పేర్కొన్నారు.అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల26 న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఐడిఓసి లోని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కార్యాలయం, రూం. నెం.25 రెండవ అంతస్థు లో జరుగు జాబ్ మేళాకు తమ రెజ్యూమ్, ఆధార్ బ్యాంకు ఖాతా వివరాలు విద్యార్హత కాపీలు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## నిజమైన అర్హులకు న్యాయం చేసే బాధ్యత నాది

● పేదలకు ఇవ్వు ఇవ్వడం మా ప్రాథమిక హక్కు, తప్పకుండా మీ ఎమ్మెల్యేగా మీకు ఇల్లు అందిస్తాం ● డబ్బులు ఇచ్చిన, డబ్బులు తీసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు ● ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి







**తొలి అక్షరం/హనుమకొండ , నవంబర్ 23 :** హనుమకొండ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో నిర్మించిన రెండు పడకల ఇళ్లను నిజమైన అర్హులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంగా గతంలో రెండు పడకల కోసం కేటాయించిన స్థలంలో ఉన్న అర్హులకు ఇళ్లను అందిస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం రోజున హనుమకొండలోని అంబేద్కర్ నగర్, జితేందర్ నగర్ లలో పర్యటించారు. నేరుగా స్థానిక ప్రజల అవస గృహాలను పరిశీలించారు.నిర్మాణం చేపట్టి చాలా ఏళ్లుగా తమ స్వార్థ రాజకీయాల కోసం,దళారుల లబ్దిల కోసం జాప్యం చేశారాని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. నాలుగు నుంచి ఐదు సార్లు జిల్లా కలెక్టర్,ఎంపీతో చర్చలు జరిపినామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెండు పడకల ఇళ్లకు ప్రభుత్వం కొత్త విధివిధానాలను రూపొందిస్తున్న క్రమంలో కొద్దిగా జాప్యం జరిగినా మాట వాస్తవమే. గతంలో కూడా చెప్పిన,ఎన్నికల ముందు కూడా చాలా సందర్భాల్లో చెప్పిన డబ్బులు ఇచ్చిన వాళ్లకు,అర్హులు కానీ వాళ్లకు ఇల్లు రావని, మా పార్టీ వాళ్ళు అయినా,ప్రతిపక్ష పార్టీ వాళ్ళైనా డబ్బులు తీసుకుంటే సహించేది లేదన్నారు. ఇప్పటికే కలెక్టర్ కార్యాలయంలో భూ నిర్వాసితుల లబ్ధిదారుల పేర్లు ఉన్నాయి.వాళ్ళకి చట్ట ప్రకారమే ఇళ్లను అందిస్తాం పోతన నగర్, న్యూ శాయంపేట నిర్వాసితులకు ఇళ్లను అందించే భాద్యత నాది.నేను గతంలో పాదయాత్ర చేసినప్పుడు ప్రతి ఒక్కరి సమస్య చూసిన తప్పకుండా న్యాయం చేస్తాను. ఇళ్ల పేరుతో డబ్బులు తీసుకొని తిరిగి ఇవ్వని వాళ్లను బాజాప్తా జైల్లో పెట్టిస్తా.. అని స్పష్టం చేశారు. మా ప్రజా ప్రభుత్వం తెరిచిన పుస్తకం లాగా పరిపాలన కొనసాగిస్తుందని, ఇల్లు రాని వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో చోటు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, బ్లాక్నా కాంగ్రెస్య అధ్యక్షులు బంక సంపత్, నాయకులు తోట పవన్,కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సులో మర్చిపోయిన మొబైల్ అందజేసిన ఆర్టీసీ నర్సంపేట డిపో డ్రైవర్



**తొలి అక్షరం/నర్సంపేట, నవంబర్ 23:** నర్సంపేట డిపో కి చెందిన టీఎస్ 03జడ్0455 సూపర్ లగ్జరి బస్సు ఉప్పల్ నుండి హనుమకొండ వచ్చే ట్రిప్పు యందు హైదరాబాద్ పట్టణానికి చెందిన ఎం. నగేష్ అనే ప్రయాణికుడు తన యొక్క మొబైల్ ఫోన్ సుమారు 32000వేల విలువగలది బస్సులో మర్చిపోయి మధ్యలోనే దిగిపోయాడు. అది గమనించిన బస్సు డ్రైవర్ హరిసింగ్, (స్టాఫ్ నెంబర్ 650842) డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి కి మొబైల్ ఫోన్ ప్రయాణికుడు మర్చిపోయిన విష యం తెలుపగ డిఎం ఆదేశానుసారం హనుమకొండ బస్టాండు యందు స్టేషన్ మేనేజర్ ఆధ్వర్యంలో డ్రైవర్ హరిసింగ్ అక్కడ డ్యూటీ చేస్తున్న కండక్టర్ హేమలత, కంట్రోలర్ ప్రయాణికుడికి మొబైల్ ఫోన్ అందజేశారు. ప్రయాణికుడు నర్సంపేట డిపో డిఎంకి, సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపాడు.అనంతరం డిఎం ప్రసూన లక్ష్మి డ్రైవర్ హరిసింగ్ ని అభినందించడం జరిగింది.

## అరుదైన చాప క్యాట్ ఫిష్



**తొలి అక్షరం/జగిత్యాల, నవంబర్ 23:** జగిత్యాల పట్టణం లోని చింతకుంట చెరువులో చేపల వేటకు గంగ పుత్రులు వెళ్లగా తులసినగర్ కి చెందిన గంగపుత్రుడు కల్లూరి నవీన్ కు సక్కరమౌత్ క్యాట్ ఫిష్ అనే అరుదైన చేప వలకు చిక్కింది.,ఈ చేపని చేపల మార్కెట్లో కి అమ్మకానికి తీసుకొని రాగా చేపల కొనుగోలు చేయడానికి వచ్చిన వారు ఇలాంటి చేపను అరుదుగా చూడడం అని ఈ చేపలు అరుదుగా ఉంటాయి అని ఇవి ఎక్కువగా ఉష్ణ మండలంలోని మంచినీటి లో ఉంటాయనీ కల్లూరి నవీన్ తెలిపారు., దీనిని ఇంకా కామన్ ప్లేకో లేదా హైపో స్టోమస్ అని కూడా అంటారు అని వివరించారు.

## సేఫ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ దివాస్ స్టేట్ లెవల్ పెయింటింగ్ కాంపిటేషన్ విజేతలకు బహుమతులు

- ముఖ్య అతిథి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్




**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,నవంబర్ 23:** జ్ఞాన యోధుడు డాక్టర్ రేపల్లి శివ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా సేఫ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ దివాస్ పేరట ప్రతి సంవత్సరం నవంబర్ 23 ను ప్రతిజ్ఞ దివాస్ గా జరుపుతారు ఈ సంవత్సరం కూడ సేఫ్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పెయింట్టింగ్ పోటీ పెట్టడం జరిగింది, సేఫ్ సొసైటీ ఫౌండర్ పైలాన్ కృష్ణ సభ అధ్యక్ష తలో గెలి పొందినవారికి విజేతలకు గొనె లింగ రాజు చేతుల మీదుగా బహుమతులు అందచేయబడింది,ఈ కార్యక్రమం లో గెలుపొందిన విజేతలు వారి తల్లి తండ్రులు సేఫ్ సొసైటీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు పాడుగుల చంద్రమౌళి స్వేరో, జయప్రకాష్,సన్నీ పండు పాల్గొన్నారు చివరగా జ్ఞాన యోధుడు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ వాట్సాప్ ద్వారా విజేతలకు అభినదనలు తెలుపుతు విజేతలకు మని ప్రైజ్ ప్రకటించి మీ గమ్యం ఆకాశమే హద్దు కావాలి అని అన్నారు.

## ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా మహిళా శాఖ నూతన కార్యవర్గం...

**తొలి అక్షరం/కరీంనగర్, నవంబర్ 23:** నగరంలోని గణాంకాల భవన్ లో తెలంగాణ రాష్ట్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సమావేశాన్ని శనివారం జిల్లా అధ్యక్షులు గజ్జల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. జిల్లా మహిళ అధ్యక్షురా లుగా మడపల్లి లతను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుల ఆదేశానుసారం సంఘం బలోపే తం కోసం జిల్లా కార్యవర్గాలను నియమిస్తున్నమని అన్నారు.



# పెద్ది ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం

● పోలీసుల చర్యలు హద్దులు మీరుతున్నాయి ● పోలీస్ స్టేషన్ల ముందు నిరసనలు, ధర్నాలకు సిద్ధంగా ఉండాలి ● 25న మహబూబాబాద్‌లో జరిగే లగచర్ల బాధితులకు అండగా అధిక సంఖ్యలో హాజరుకావాలి ● త్వరలో కేసీఆర్ సమక్షంలో నియోజక వర్గ పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం ● పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే

**తొలి అక్షరం/నర్సంపేట, నవంబర్ 23:** నర్సంపేట నియోజక వర్గ బిఆర్ఎస్ పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ జడ్పీటీసీ,మాజీ మార్కెట్ ఛైర్మెన్లు,క్లస్టర్ బాధ్యులు,ప్రజాప్రతినిధు లు, పిఏసిఎస్ ఛైర్మెన్,ముఖ్య నాయకుల సమావేశం నర్సంపేట వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...నర్సంపేట నియోజక వర్గంలో పోలీస్ వ్యవస్థ పూర్తి గా దిగజారిపోయింది పోలీస్ చర్యలు హద్దులు మీరినాయి ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి లేఖలు రాసిన పరిష్కారం లేదు మున్సి పాలిటీల్లో,గ్రామాలలో,తండాలలో, భూతగాదలలో పోలీసుల జోక్యం పెరిగింది అమాయకుల పైన ముఖ్యంగా గిరిజనులపైన,దళితుల పైన, బలహీన వర్గాలపైన,పోలీస్ లు ఏక పక్షంగా, కేసులు పెడుతున్నారు బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల పైన అక్రమ కేసులు పెడుతున్న ఎస్ఐ,సీఐ లను గుర్తించినాం వారికి దీటుగా మండల పార్టీలు పని చేయాలి జరుగుతున్న అవినీతి,అక్రమ కేసులపైనా రాష్ట్ర స్థాయి ఏజెన్సీ లు సంప్రదించి న్యాయపోరాటం చేస్తాం హైకోర్టును,ఎస్సీ ఎస్టీ కమిషన్లతో పాటు హెచ్ ఆర్సీ కి ఫిర్యాదు చేయడానికి, బిఆర్ఎస్ లీగల్ సెల్ అడ్వకేట్లను ఏర్పాటు చేసినం నెక్కొండ, చెన్నారావుపేట,నర్సంపేట పోలీస్ స్టేషన్ లో ఎక్కువ అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు అధికార పార్టీ నేతలు, పోలీస్ లు చేస్తున్నా అవినీతి అక్రమాలపైనా అన్ని ఆదారాలు ఉన్నవిఅవసరమైతే పోలీస్ స్టేషన్ల ముందు నిరసనలు, ధర్నాలకు సిద్ధంగా ఉండాలి ఎన్ని కేసులు అయిన భయపడవద్దు,పార్టీ అండగా ఉంటుంది ఎవరి పైన కేసు జరిగిన దానికి నేనే బాధ్యత వహిస్తా ఈ నెల 25 వ తేదీన మహబూబాబాద్ జిల్లాలో జరిగే లగచర్ల బాధితులకు అండగా మహబూబాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలి చరిత్ర మలుపు తెప్పిన రోజు నవంబర్ 29 కే.సి.ఆర్. దీక్ష దివాస్ ను నియోజక వర్గంలో పెద్దఎత్తున నిర్వహించాలి త్వరలోనే కె.సి.ఆర్. సమక్షంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశ కార్యక్రమం ఉంటుంది నర్సంపేట నియోజక వర్గ అభివృద్ధికి నేను స్వయంగా కెసిఆర్ ని ఒప్పించి అనేక నిధులను తీసుకువస్తే నేడు వాటిని రద్దు చేపించినారు,వీటిపైన నిరసనలకు సిద్ధంగా ఉండాలి





ప్రజా సమస్యలు రైతుల సమస్యలు అయిన రైతు రుణమాఫీ,రైతుభరోసా,వరిధాన్యం,పత్తి కొనుగోళ్లకు దిక్కులేదు సంవత్సర కాలంలో ఒక్క ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమం నర్సంపేట లో జరగలేదు నేను తెచ్చిన నిధులతోనే పనులు జరుగుతున్నవి ప్రారంభోత్సవాలు జరుగుతున్నవిఅని తెలియజేశారు.

# టీజీఎస్ఆర్టీసీ పనితీరుపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష

**తొలి అక్షరం/హైదరాబాద్:** హైదరాబాద్‌లోని రవాణా శాఖ ప్రధాన కార్యాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) పనితీరుపై రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, కొత్త బస్సుల కొనుగోలు, లాజిస్టిక్స్, ఆర్థిక పరమైన అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రికి ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని ఆర్టీసీ సమర్థవంతంగా అమలు చేస్తోందని, సంస్థలోని ప్రతి ఒక్క సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ పథకంలో భాగంగా ఈ నెల 20 వరకు 111 కోట్ల జీరో టికెట్లకు సంస్థ జారీ చేసిందని, ఫలితంగా రూ.3747 కోట్లను మహిళలు ఆదా చేసుకున్నారని ఆయన తెలిపారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించిన టికెట్ల రీయింబర్స్‌మెంట్‌ను ఆర్టీసీకి ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోందని వివరించారు.మహాలక్ష్మి పథకం వల్ల గతంలో నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల్లోకి వెళ్లిందని, రాష్ట్ర ప్రజా రవాణా వ్యవస్థకు ఇది శుభసూచకమని అన్నారు. ఈ పథకం అమలుకు ముందు 69 శాతంగా ఆక్యుపెన్సీ రేషియో(ఓఆర్).. ప్రస్తుతం 94 శాతానికి పెరిగిందని గుర్తు చేశారు. మొత్తం ప్రయాణికుల్లో 65.56 శాతం మహిళలే ఉంటున్నారని వివరించారు. ఈ పథకాన్ని వినియోగించుకుంటోన్న మహిళల సంఖ్య క్రమంగా పెరుగుతోందని, రద్దీకి అనుగుణంగా కొత్త బస్సుల కొనుగోలుకు ప్రణాళికను రూపొందించుకోవాలని ఆర్టీసీ ఉన్నతాధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా కొత్త బస్సులు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది డిసెంబర్ నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో 1389 కొత్త బస్సులను ఆర్టీసీ కొనుగోలు చేసిందని తెలిపారు.మొదటి విడతలో మహబుబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల్లోని మహిళా స్వయం సహాయక బృందాలకు అద్దె బస్సులను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల్లో మండల సమాఖ్యకు ఒక్కటి చొప్పున అద్దె బస్సులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్రంలోని బస్ స్టేషన్లను



ఆధునీకరించాలని సూచించారు. ఇటీవల ప్రారంభించిన కార్గో హెూం డెలివరీని సదుపాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మరణించిన, మెడికల్ అన్‌ఫిట్ అయిన సిబ్బంది జీవిత భాగస్వాములకు, పిల్లలకు ఇచ్చే కారుణ్య ఉద్యోగాల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వినోద్ కుమార్, ఫైనాన్స్ అడ్వజర్ విజయపుష్పతో పాటు హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

● త్వరలో మిగిలిన రైతులకు రుణమాఫి నిధుల జమ ● ప్రతి రైతుకు ప్రభుత్వం ద్వారా అందే సహాయాన్ని వివరిస్తూ గ్రామాలలో బోర్డులు ఏర్పాటు ● ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/పెద్దపల్లి, నవంబర్ -23:** ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, సన్నాలకు బోనస్ ఎంత పడిందో ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర ఐటీ , పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు శు క్రవారం రాత్రి మంత్రి శ్రీధర్ బాబు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూపెద్దపల్లి రైతుల జిల్లా అని , ఇక్కడ పరిస్థితులు చాలా సున్నితంగా ఉంటాయని, ఇక్కడ ఎటువంటి ఇబ్బందులు రావద్దని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో ప్రభుత్వం చేస్తున్న పని క్షేత్రస్థాయిలో రైతులను కనెక్ట్ అయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాల ద్వారా ప్రతి రైతు ఎంత లబ్ధి పొందుతున్నాడు వివరాలతో గ్రామాలలో బోర్డులను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సన్న రకం వడ్లకు బోనస్ పడుతుంది అనే అంశం రైతులకు తెలిసేలా చేయాలని, ప్రతి రోజు సన్న రకం వడ్ల బోనస్ ఎంత వస్తుందో ప్రచారం కల్పించాలని అన్నారు. మనం చేసే కష్టం క్షేత్రస్థాయిలో అందరికీ తెలియజేయాలని మంత్రి పేర్కొన్నారు.రైస్ మిల్లర్లకు సంబంధం లేకుండా ట్రక్ షీట్ జనరేట్ అయ్యే విధంగా చూడాలని, రైతులకు ఎక్కడ కోతలు విధించడానికి వీలు లేదని మంత్రి తెలిపారు. రైతులను ఎట్టి పరిస్థితులలో దోపిడీకి గురి చేయడానికి ఆస్కారం ఇవ్వవద్దని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యంలో దాదాపు ఇప్పటివరకు 80 శాతం మేరకు దాన్యం నగదు చెల్లించడాన్ని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. జిల్లాలో 51 వేల 827 రైతులకు 372 కోట్ల 59 లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు. ఫ్యామిలీ గ్రూపింగ్, రేషన్ కార్డ్ వంటి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులకు కూడా త్వరలో రుణమాఫీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రస్తుత వానాకాలం 82 శాతం మేర సన్న రకం వడ్ల పంట వస్తుందని అన్నారు. రైతులకు సన్న రకం వడ్ల బోనస్ వల్ల అధికంగా లబ్ది చేకూరుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో తేమ శాతం వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి 24 గంటల వ్యవధిలో రైస్ మిల్లులకు తరలించి ఓపిఎంఎస్ వెబ్ సైట్ లలో నమోదు చేస్తున్నామని , ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చూస్తున్నామని అన్నారు. యూనియన్ బ్యాంకు లో 3 వేల రైతులకు సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాలేదని, ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ , జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన




**తొలి అక్షరం/రామడుగు,నవంబర్23:** రామడుగు మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన హంపి విరుపాక్షి విద్యారణ్య మహాస్వామి జగద్గురు శంకరాచార్యుల చేతుల మీదుగాఅంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా శాంతి కళ్యాణం బద్దం శశిధర్ S/O లక్ష్మారెడ్డి అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈనెల 21న ప్రారంభమైన ఉత్సవాలు23 వరకుకొనసాగాయి.గ్రామ పురోహితులుగుండి రాజేశ్వర శర్మమధు శంకర శర్మశ్రీ ఆదిత్య శర్మ వేద పండితుల పురోహితుల మంత్రోచ్చారణలమధ్యన అంగరంగ వైభవంగావిగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు కొనసాగాయి. గ్రామ మాజీ సర్పంచ్ జవ్వాజి శేఖర్ మాజీ జెడ్పిటిసి సభ్యులు మార్కొండ లక్ష్మి కిష్టారెడ్డి మాజీ ఉపసర్పంచ్ మార్కొండ నరసింహారెడ్డి బద్దం లక్ష్మారెడ్డి బద్దం మైపాల్ రెడ్డి పొన్నం మహేష్ కత్తి మధు చొప్పదండి అనిల్ పెద్ది వైకుంఠం ఉత్సవ కమిటీ గ్రామస్తులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సుధాకర్‌ను పరామర్శించిన ప్రభుత్వ విప్



**తొలి అక్షరం/సీరోల్, నవంబర్ 23:** మండలంలో ఇటీవల వారం రోజుల క్రితం జరిగిన సీరోల్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ దాడికి గురైన సుధాకర్ ను పరామర్శించిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్. వారి వెంట అంబటి వీరభద్రం మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ సీరోల్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడపోటీల్లో పాల్గొన్న ఉప్పలపాటి శ్యామలాదేవి, సినీ హీరో సుమన్...



**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్,23:** కరీంనగర్ పట్టణం అంబెడ్కర్ స్టేడియంలోనీ ఇండోర్ స్టేడియంలో ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ సీనియర్ సినీ హీరో రెబల్ స్టార్ కృష్ణం రాజు మెమోరియల్ ఆల్ ఇండియా ఓపెన్ టు ఆల్ కరాటే చాంపియన్షిప్ కప్-2024 పోటీల్లో భాగంగా నిన్న జరిగినటువంటి కార్యక్రమంలో అలనాటి సినీ హీరో కృష్ణంరాజు సతీమణి రెబల్ స్టార్ ప్రభాస్ తల్లి శ్యామలా దేవి, సినీ హీరో సుమన్‌లు హాజరై సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## పంటపొలాల అంతర్గత రహదారుల నిర్మాణం కోసం సీఎంకు వినతి

**తొలి అక్షరం/రామడుగు,నవంబర్ 23:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గ శాసన సభ్యులు డా. మేడిపల్లి సత్యం ఆద్వర్యంలో రైతుల సంక్షేమం దృష్ట్య రామడుగు మండలం గోపాల్రావుపేట మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మరవేనీ తిరుమల తిరుపతి ముదిరాజ్ శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిశారు.మార్కెట్ కమిటీ నిధుల ద్వారా పంట పోలాల అంతర్గత రహదారుల నిర్మాణం కోరకు ప్రత్యేక జివో ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

